నవ భారత నిర్మాత 'మోక్షగుండం'

నివాళులర్పించిన గాయకుడు త్రినాథరావు

ముషీరాబాద్, అక్టోబర్ 22: చిక్కడపల్లి త్యాగ రాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం నవ యుగ భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య నవభారత నిర్మాణానికి పాటుపడిన అపర మేధావి అని కొయాడారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమణి, గుండవరపు గీతా దేవి పాల్గొన్నారు.

మహిళలకు 50 శాతం స్కాలర్‌షిప్

అమీర్‌పేట్, అక్టోబర్ 22 : టెక్ మహేంద్ర ఫౌండేషన్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ కార్యక్రమంలో భాగంగా టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ (హైదరాబాద్) తరపున నిరుద్యోగ యువతకు సప్లై చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌస్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో స్కాలర్‌షిప్‌తో కూడిన ప్లేస్‌మెంట్ సహకారాన్ని అందిస్తోంది. ఐటీఐ, డిగ్రీ, పీజీ అర్హతలున్న 19 నుంచి 28 సంవత్సరాల మధ్య వయసున్న యువతీ యువకులకు స్కాలర్‌షిప్‌తో కూడిన ప్లేస్‌మెంట్ సహకారం ఉంటుందని, ముఖ్యంగా ఈ నెల చివర్లో ప్రారంభం కానున్న బ్యాచ్‌లో మహిళా అభ్యర్థులకు 50 శాతం స్కాలర్‌షిప్ సదుపాయం కల్పించనున్నట్లు మరిన్ని వివరాలకు ఎర్రగడ్డ రైతుబజార్ ఎదురుగా ఉన్న (మెట్రో పిల్లర్ నెంబర్ ఏ 980) సెయింట్ థెరిస్సా చర్చి కాంపౌండ్‌లో ఉన్న టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడీ ఫర్ లాజిస్టిక్స్ కార్యాలయంలో నంబర్ 7337332606లో సంప్రదించాలని ప్రాజెక్ట్ మేనేజర్ దీప్తి కోరుతున్నారు.

సభ్యత్వ నమోదు

అమీర్‌పేట్, అక్టోబర్ 22 : బీజేపీ చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని బీజేపీ సీనియర్ నాయకుడు లింగంపల్లి నర్సింగ్‌రావు తెలిపారు. సనత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కన్నూరి క్రాంతికుమార్ పర్యవేక్షణలో డివిజన్‌లోని తులసీనగర్ సర్కిల్ ఇన్‌చార్జి మాధవీలత ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

నాయిని నర్సింహారెడ్డికి ఘన నివాళి

నాయిని నర్సింహారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి,అక్టోబర్22: కార్మికులు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహనీయుడు నాయిని నర్సింహారెడ్డి అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి లంబాడితండా బస్తీలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎం.ఎన్ శ్రీనివాస్ రావు, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ సీనియర్ నగేశ్ ముదిరాజ్ నాయిని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని దేవేందర్ రెడ్డి, రేషం మల్లేశ్, సిరిగిరి శ్యామ్, సరిగిరి కిరణ్, కార్తీక్ యాదవ్, నేత శ్రీనివాస్, కల్వ గోపి, కల్పన, కల్యా ణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో ..

ముషీరాబాద్: దివంగత నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించారు. పలు డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడిక్‌మెట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్యామ్‌సుందర్ నాయిని చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఠా జయసింహ, మాధవ్, రవి యాదవ్, సయ్యద్ అస్లాం, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాంనగర్ ఈసేవ వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, సమతా రెడ్డి, నాయిని దేవేందర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. నాయకులు నేత శ్రీనివాస్, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లో నాయిని వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

నాయిని నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాంనగర్‌లో నాయిని చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేట్ శ్రీనివాస్‌రెడ్డి

డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

సికింద్రాబాద్,అక్టోబర్22: డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం సికింద్రాబాద్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేశ్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్,జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం గత నెల సెప్టెంబర్ 20 న డీఎంజేయూ ఆవిర్భవించిందని, నవంబర్ 15 న మహబూబాబాద్ లో ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి డిజిటల్ మీడియాలో పని చేస్తున్న వారిని జర్నలిస్ట్ గా గుర్తించి అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో డీఎంజేయూ ను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతం చేసి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనలో ముందుంటామని తెలిపారు. యుగేంధర్, కర్ణ కుమార్, చెన్నయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, సునీల్ చంద్ర, సంపత్, జగదీశ్ పాల్గొన్నారు.

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు అల్బమ్‌ను అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు ఎం.వి.రమణ

చిక్కడపల్లి,అక్టోబర్22: ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కల్లుగీత కార్మిక సంఘం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కల్లు గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన 'తెలంగాణ పదేండ్ల ప్రయాణం అల్బమ్'ను మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ, వెంకటేశ్వర్లు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, టాడి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెల్ల రవికుమార్ గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ం ఏర్పాటయ్యాక బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో గీత కార్మికుల రెంటల్‌ను పూర్తిగా రద్దు చేసి, నాలుగు కోట్ల పై చిలుకు చెట్లను నాటడం జరిగిందన్నారు. గౌడ్‌లకు వైన్‌షాప్‌లలో 15 శాతం రిజర్వేషన్లు కేటాయించారని గుర్తు చేశారు. కల్లుగీత వృత్తిదారులు ఆత్మ గౌరవంగా బతకడం కోసం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద నీరా కేఫ్ ఏర్పాటు చేశామని అన్నారు. నేడు రాష్ట్రంలో గీత కార్మికులపై దాడులు చేసి కేసులు పెట్టి, బైండోవర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేసేందుకు సంఘం నాయకులు పోరాటాలు చేయాలని కోరారు. నాయకులు వెంకట నర్సయ్య, కృష్ణస్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఫొటోగ్రాఫర్లది కీలక పాత్ర

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిక్కడపల్లి,అక్టోబర్22: ఫొటోగ్రాఫర్లు చరిత్ర కారులని, తెలంగాణ ఉద్యమంలో ఫొటోగ్రాఫర్లు కీలక పాత్ర వహించారని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు ఎస్.కే హుస్సేన్, ప్రధాన కార్యదర్శి లడే రవి, కోశాధికారి భీమిడి మాధవ్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ సంఘానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. ఫొటో గ్రాఫర్ల పిల్లలు ఉన్నత విద్యకు తమ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవి కుమార్, వీ-3, చానల్ చైర్మన్ కాచం సత్యనారాయణ లు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

డిగ్రీ విద్యార్థికి చేయూత

ఆర్థిక కారణాల వల్ల ఫీజులు చెల్లించలేక పోతున్న అరోరా డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ చదువుతున్న విద్యార్థి దీక్షిత్‌కు మణిదీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ యువ జన విభాగం కన్వీనర్ మణిదీప్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

-అమీర్‌పేట్, అక్టోబర్ 22

ఘనంగా ఉర్సు

బొల్లారం,అక్టోబర్ 22:కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్‌పల్లిలోని పెన్షన్ లైన్ బస్తీలో గ్యారవి ఉర్సు ఉత్సవాలు ముస్లిం బోర్డు అధ్యక్షుడు హిప్జుర్ రెహమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ఉత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం బోర్డు ఉపాధ్యక్షుడు షరీఫ్,బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ హసీన్ ఖాన్,అహ ద్,కలీమ్,రిజ్వాన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీంకు నివాళి

కంటోన్మెంట్,అక్టోబర్ 22: కుమ్రం భీం జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి తదితరులు.

ముత్యాలమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ సందర్శన

కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజా సింగ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 22: సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ ఆలయం పై దాడి చేసిన నిందితుడిని ఈ ఘటనకు ప్రేరేపించిన వారందరి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు. మంగళవారంఆలయాన్ని ఆయన సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఘటన ఎలా జరిగిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన సోమవారం తెల్లవారు జామున ఓ దుండగుడి చేతిలో అమ్మవారి విగ్రహం ధ్వంసం కావడం చాలా బాధాకరమని అన్నారు. ఆలయానికి కూత వేటు దూరంలో ఉన్న హోటల్‌లో గత కొద్ది రోజులుగా నిందితుడు బస చేసి ఉంటే స్థానిక పోలీసులు, ఇంటలిజెన్స్ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా పోలీసులు ఈ ఘటన పై పూర్తి స్థాయి లో దర్యాప్తు చేసి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటన జరిగినప్పటి నుంచి ఇక్కడికి రావాలి అనుకుంటే పోలీసులు తనను హౌజ్ అరెస్టు చేశారని..అమ్మవారి దయతో వచ్చానన్నారు. ఘటనకు ప్రేరేపించిన మునావర్ జామతో పాటు ఈ ఘటనలో పాల్గొన్న వారిందరి పై చర్యలు తీసుకోవాలని శిక్షించాలని అన్నారు.

బాల్యవివాహాలపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

సుప్రీంకోర్టు తీర్పు కాపీని చూపిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 22 : బాల్య వివాహాల నిషేధ చట్టం-2006ను మరింత పటిష్టవంతంగా అమలు చేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పును 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు స్వాగతించాయి. ఈ మేరకు మంగళవారం సికింద్రాబాద్‌లోని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆడపిల్లల హక్కులను హరిస్తాయని, తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛను వారు కోల్పోతారని అన్నారు. వాటిని అరికట్టడం అందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. 2030 నాటికి 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ'గా భారత్‌ను బాల్యవివాహాల నుంచి విముక్తి పొందేందుకు ఈ తీర్పు దోహదపడుతుందన్నారు. 200కుపైగా స్వచ్ఛంద సంస్థల కూటమిగా ఏర్పడిన 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' ద్వారా 2023-24లో దేశవ్యాప్తంగా తాము లక్షా 20 వేల బాల్య వివాహాలను అడ్డుకున్నామని ఆయన తెలిపారు. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో బాల్య వివాహాలు అరికట్టడానికి నివారణ, రక్షణ, శిక్షణ అనే వ్యూహాలను అమలు చేయాలని సూచించిందన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం-2006కు తాజాగా, నూతన మార్గదర్శకాలను విడుదల చేసిందని, ఇందులో అన్ని రాష్ట్రాలు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమష్టిగా పని చేసి బాల్యవివాహాలను కట్టడి చేయాలని, పూర్తిగా నిర్మూలించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించిందని ఆయన తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు సమాచారం ఉంటే 1098 చైల్డ్ లైన్‌కు గాని 100 కంట్రోల్‌రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఆశ్రయ్ బాలతేజస్సు సంస్థ డైరెక్టర్ నవీన్‌రాజ్, జననీ ఫౌండేషన్ డైరెక్టర్ మల్లేశ్, రెయన్‌బో ఫౌండేషన్ ప్రతినిధి క్రాంతికిరణ్, పీహెచ్‌సీ సంస్థ ప్రతినిధి సంతోష్, ఆశ్రిత కోఆర్డినేటర్ మాధవి పాల్గొన్నారు.

మహనీయుల పోరాటాలపై అధ్యయనం చేయాలి

కుమ్రం భీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, ప్రొఫెసర్లు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 22: మహనీయుల పోరాట స్ఫూర్తిపై మరింతగా పరిశోధనలు, అధ్యయనం జరగాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ములుగరం కుమార్ అన్నారు. త్వరలోనే క్యాంపస్‌లోని పూలే-అంబేద్కర్ భవనం వద్ద కుమ్రం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుమ్రం భీమ్ 123వ జయంతిని ఓయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంక్లూజివ్ అండ్ ఎంపవర్‌మెంట్ స్టడీస్ సెమినార్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన భవనం ప్రాంగణంలోని పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో మహనీయుల పోరాట స్ఫూర్తిపై విస్తృతంగా అధ్యయనం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. ఆ మహనీయుని పోరాటాల జ్ఞాపకార్థం రాబోయే కొమురం భీం జయంతి నాటికి విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ కుమ్రంభీమ్ ఉద్యమ స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నిర్వహించి, ప్రజలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని చెప్పారు. 12 గ్రామాలను ఏకం చేసి గొరిల్లా సాయుధ పోరాటాలు చేసి జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కులు, చట్టాలను మనకు అందించిన మహనీయుడు కుమ్రంభీం అని కొనియాడారు. అనేక మంది ఆదివాసీల త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులు, చట్టాలను పక్కదారి పట్టించడం, అమలుచేయకపోవడం శోచనీయమన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీ విద్యార్థులు ఉన్నత విద్యపై అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ అజీమున్నీసా, ప్రొఫెసర్లు రేగా రాజేందర్, ఆప్కా నాగేశ్వర రావు, గుమ్మడి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్

చిక్కడపల్లి,అక్టోబర్22 : అఖిల భారత గౌడ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ తో పాటు, రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. సంఘంలో సభ్యత్వం పొందిన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడిగా మధుసూదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కౌసల్య గౌడ్, కోశాధికారి చంద్రకళ, సహాయ కోశాధికారి వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు దూసరి వీరస్వామి గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గౌడ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అభినందించారు.

మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారాలు ప్రదానం

పురస్కారాలను అందిస్తున్న ధరణి సంస్కరణల కమిటీ చైర్మన్ ఎం కోదండరెడ్డి

ముషీరాబాద్, అక్టోబర్ 22: సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాల ప్రముఖులకు జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారాలు ప్రదానోత్సవం జరిగింది. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఈ కార్యక్రమంలో ధరణి సంస్కరణల కమిటీ చైర్మన్ కోదండరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ బొక్కా భీమ్‌రెడ్డి, కృష్ణమూర్తి, మహ్మద్ రఫీ, దైవజ్ఞశర్మ, శ్రీనివాస మూర్తి, ఆమని పాల్గొన్నారు.

ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను కలిసిన ఓయూ వీసీ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 22: రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ బాలకృష్టారెడ్డి, ప్రొఫెసర్ పురుషోత్తంలను ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తు విద్యావిధానంపై వారు చర్చించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని అందించడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగుపరచవచ్చని అభిప్రాయపడ్డారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులతో కళాశాల చైర్మన్ నరోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ

మారేడ్‌పల్లి, అక్టోబర్ 22: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని వెస్ట్ మారేడ్‌పల్లి కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ కళాశాల కమిటీ చైర్మన్ నరోత్తంరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కళాశాలల థైక్వాండో టోర్నమెంట్ క్రీడలు కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జయసుధ పర్యవేక్షణలో మంగళవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని 16 మహిళా కళాశాలల విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. కళాశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఫహీముద్దీన్, ట్రెజరర్ సురేశ్‌కుమార్, టోర్నమెంట్ సెక్రటరీ దీప్లా తదితరులు పాల్గొన్నారు.